# Report on Swachh Bharat programme at Mrs.AVN College on 04-04-2021

**Name of the activity** : **Swachh Bharat ( Cleaning )**

**Name of VIP attended** : **Prof.Ch.Madhusudanarao, Principal**

**Number of NCC cadets attended** : **55**

**Names of staff attended** : **Prof.G.Venkateswararao, Sri.P.Gandhi**

**Name of the ANO** : **Capt.Dr.N.Ramakrishna**




Prof.Ch.Madhusudana Rao, Principal , Capt.Dr.N.Ramakrishna, Dean-Academics, Prof.G.Venkateswara Rao, SriP.Gandhi and NCC cadets paerticipated in Swachh Bharat programme on 04-04-2021.











# Newspaper Clippings:




స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న ఎన్‌సీసీ క్యాడెట్లు

## ఆంధ్ర యూనివర్సిటీలో స్వచ్ఛభారత్

విశాఖఎడ్యుకేషన్,ఏప్రిల్4(ప్రభన్యూస్)ః ఏవీఎన్ కళాశాల ఎన్‌సిసి క్యాడిట్లు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివారం కళాశాలలో జరిగిన స్వచ్ఛభారత్ లో ఈనెల 3 వ తేదీన వీదురుగాలుల ప్రభావంతో చెట్లు కొమ్మలు తోపాటు చెట్లు ఆకులు, వర్షం వలన చెత్త కళాశాల ప్రాంగణంలోకి వచ్చినందున క్యాడిట్స్ అందరూ స్వచ్ఛభారత్ లో పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ మధుసూధనరావు ఎన్‌సిసి క్యాడిట్స్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి కెప్టెన్ ఆచార్య ఎన్. రామకృష్ణ, పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించగా 55 మంది ఎన్‌సిసి క్యాడిట్లు పాల్గొన్నారు. ఆచార్య జి. వెంకటేశ్వరరావు, పి గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Mon, 05 April 2021
https://epaper.prabhanews.com/c/5957175

# ఏవీఎన్ కాలేజీలో 'స్వచ్ఛ భారత్'

డాబాగార్డెన్స్: నగరంలోని ఏవీఎన్ కళాశాలలో ఆదివారం ఎన్‌సీసీ క్యాడెట్లు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. శనివారం రాత్రి వీచిన ఈదురుగాలుల ప్రభావంతో కాలేజీ ప్రాంగణంలో కూలిన చెట్లు, కొమ్మలు, చెత్తాచెదారాలను తొలగించారు. కళాశాల పరిపాలన విభాగం వెనుక భాగంలో పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్.మధుసూదనరావు మాట్లాడుతూ కళాశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచి, తద్వారా విశాఖను స్వచ్ఛతలో ముందుంచాలని క్యాడెట్లను అభినందించారు. కళాశాల డీన్, ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ ఎస్.రామకృష్ణ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 55 మంది ఎన్‌సీసీ క్యాడెట్లతో పాటు అధ్యాపకులు జి.వేంకటేశ్వరరావు, పి.గాంధీ తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న ఎన్‌సీసీ క్యాడెట్లు

సాక్షి Mon, 05 April 2021
https://epaper.sakshi.com/c/59571646

# ఎవిఎన్ కళాశాలలో చెత్త తొలగించిన ఎన్‌సిసి క్యాడెట్లు




విశాఖపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జీవిఎంసి మొదటి స్థానం దక్కించుకోవాలని కోరుతూ ఎవిఎన్ కళాశాల ఎన్‌సిసి క్యాడెట్లు కళాశాల ఆవరణలో ఆదివారం చెత్త, చెదారం తొలగించారు. శనివారం రాత్రి వీచిన గాలి, కురిసిన వర్షానికి చెట్ల కొమ్మలు విరిగి పడిపోయాయి. దీంతో క్యాడెట్లు ఆ కొమ్మలను, కొట్టుకు వచ్చిన చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ మధుసూదన రావు, డీన్, ఎన్‌సిసి అధికారి ఎస్.రామకృష్ణ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు జి.వెంకటేశ్వరరావు, పి.గాంధీ తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం వార్త Sun, 04 April 2021
https://epaper.vaartha.com/c/59571717

# Visalndhra Daily

## ఎన్‌సీసీ క్యాడెట్ల స్వచ్ఛభారత్




విశాలాంధ్ర-అక్కయ్యపాలెం: నగరంలోని ఏవీఎన్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు కళాశాల ఆవరణలో ఆదివారం స్వచ్ఛభారత్ చేపట్టారు. శనివారం రాత్రి వీచిన ఈదురుగాలుల ప్రభావంతో పడిపోయిన చెట్ల కొమ్మలు, చెత్తా చెదారాలను తొలగించారు. కళాశాల పరిపాలన విభాగం వెనుకభాగంలో గల చెత్తను, పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య మధుసూదనరావు మాట్లాడుతూ కళాశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచి తద్వారా విశాఖను స్వచ్ఛతలో ముందుంచారని క్యాడెట్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్, ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ ఆచార్య రామకృష్ణ, అధ్యాపకులు ఆచార్య వెంకటేశ్వరరావు, గాంధీ తదితరులు పాల్గొన్నారు.